ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10.01.2026 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పటిష్టమైన దేశ నిర్మాణం వెనుక దేశ యువత చో దక శక్తిగా వ్యవహరిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. ప్రధానమంత్రి ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు.

3. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీన ప్రారంభమవుతాయి.

4. విమెన్'స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో ఈరోజు నవీ ముంబై లో జరిగే మ్యాచ్ లో UP Warriorz, Gujarat Giants తో తలపడుతుంది.

**NEW PM- YOUNG LEADERS DIALOGUE:**

పటిష్టమైన సౌభాగ్యవంతమైన జాతి నిర్మాణం వెనుక మనదేశ యువత చౌదక శక్తిగా వ్యవహరిస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ ప్రధానమంత్రి వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగులు మన దేశ యువతతో సంభాషించాలని తాను ఉచ్చుకతతో ఉన్నానని చెప్పారు. చెప్పుకోదగ్గ ఉత్సాహం అసమానమైన ప్రేరణతో మన దేశ యుగ శక్తి దేశ అభివృద్ధికి ప్రగతికి కట్టుబడి ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. సోమవారం నాడు వికసిత్ భారతి యువ నాయకుల చర్చావేదిక ముగింపు సమావేశంలో ప్రధానమంత్రి పాల్గొంటారు. న్యూఢిల్లీలో స్వామి వివేకానంద ఘర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి దేశంలో వివిధ ప్రాంతాల్లో మూడు

వేలమందికి పైగా యువజనులతోనూ, అంతర్జాతీయ ప్రతినిధులతోనూ ముచ్చటిస్తారు. వికసిద్భారత్ యువ నాయకుల చర్చ వేదికకు సంబంధించిన వ్యాసాల సంపుటిని కూడా ప్రధానమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరిస్తారు. మన దేశంలో అభివృద్ధి లక్ష్యాలు దీర్ఘకాలిక జాతి నిర్మాణదర్శని కథకు సంబంధించి యువజనులు రచించిన ఎంపిక చేసిన వ్యాసాలతో ఈ సంకలనానీ రూపొందించారు. జాతీయ న్యాయకత్వంతో సంభాషించేందుకు వికసిత్ భారత్ యువ నాయకుల చర్చా వేదిక ఒక ఉత్తమమైన వేదికగా ఉపయోగపడుతుంది. రాజకీయ పార్టీలతో అనుబంధాన్ని లేకుండా లక్ష మంది యువజనులకు రాజకీయాల్లో పాత్ర కల్పించి వారి ఆలోచనలను అభివృద్ధి చెందిన దేశం నిర్మాణానికి ఉపయోగించుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చిన నేపథ్యంలో యంగ్ లీడర్స్ డైలాగ్ వేదికను ఏర్పాటు చేశారు. 2026 యంగ్ లీడర్స్ సంచికల్లో వివిధ స్థాయిలో 50 లక్షల మందికి పైగా యువజనలు పాల్గొన్నారు. డిజైన్ ఫర్ భారత్ టెక్ ఫర్ వికాసిత్ భారత్ హ్యాక్ ఫర్ ఏ సోషల్ కాల్స్ మొదలైన ఇతివృత్తాలతో కొత్త కార్యక్రమాలను కూడా దీనిలో భాగంగా ప్రారంభించారు. మొదటిసారిగా ఈ చర్చ వేదికలో అంతర్జాతీయ భాగస్వామ్యం కూడా చోటు చేసుకుంటుంది.

**NSD**

**MANDAVIYA- YOUNG LEADERS DIALOGUE:**

మనదేశ భవిష్యత్తును తెచ్చేదిద్దడంలో దేశ యువజనుల పాత్ర కీలకమైనదని యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి డాక్టర్ మన సుఖ మండవ్య ఈరోజు చెప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు వికసిత్ భారత్ యువ నాయకుల చర్చ వేదిక ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ... ఆయన ఈ డైలాగ్ ద్వారా యువ నాయకులు సాంకేతిక పరిజ్ఞానం, ఔత్సాహిక పారిశ్రామిక నైపుణ్యాలు పరిపాలన, సుస్థిరత్వం, సామాజిక అభివృద్ధి వంటి రంగాల్లో పరిష్కారాలను తెలియజేసేందుకు ఒక వేదిక అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. నిర్మాణం కోసం యువజనుల్లో సృజనాత్మకతను ప్రతిభను గుర్తించేందుకు ఈ డైలాగ్ ఒక ప్రక్రియని అంటూ మనదే శంలో జనాభా మనకు అతి పెద్ద బలం అని గట్టి ఆలోచనలు స్పష్టమైన ఆలోచనతోరని సృజనాత్మకత కల యువజనులను, సాధికారులను చేయడం ద్వారా అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం పరివర్తనం చెందడం వెనుక వారు చోదక శక్తిగా ఉంటారని మాండవీయ

అన్నారు. ప్రభుత్వం జాతి నిర్మాణానికి యువ మస్తిష్కాలను ఉపయోగించుకోవాలి దానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని ఈ వేదిక ప్రతిఫలిస్తుందని ఆయన చెప్పారు. నిన్న ప్రారంభమైన ఈ మూడు రోజుల కార్యక్రమం ఈనెల 12వ తేదీన ముగుస్తుంది.

**NSD**

## PM GUJARAT VISIT:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుండి మూడు రోజుల పాటు గుజరాత్ పర్యటనలో ఉంటారు. తన పర్యటనలో భాగంగా , ప్రధానమంత్రి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సహా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాజ్‌కోట్ , అహ్మదాబాద్ గాంధీనగర్‌లలో జరిగే ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు దౌత్యపరమైన సమావేశాల్లో కూడా మోదీ పాల్గొంటారు. సోమనాథ్ ఆలయ అజేయ స్ఫూర్తిని చాటిచెప్పే నాలుగు రోజుల 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ', గిర్ సోమనాథ్ జిల్లాలోని తీర ప్రాంత పట్టణమైన వెరావల్‌లో గురువారం నాడు ప్రారంభమైంది. ప్రభాస్ పటన్ వద్ద జరుగుతున్న ఈ నాలుగు రోజుల ఉత్సవం , 1026లో సోమనాథ్ ఆలయంపై జరిగిన దాడి తర్వాత కూడా చెక్కుచెదరని దేశ ఆత్మగౌరవానికి నివాళిగా నిర్వహిస్తున్నారు. రాజ్‌కోట్‌లో జరిగే రెండో 'వైబ్రెంట్ గుజరాత్ రీజినల్ కాన్ఫరెన్స్ 'ను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. పశ్చిమ గుజరాత్ కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ సిరామిక్స్, ఇంజనీరింగ్ గ్రీన్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. గాంధీనగర్‌లో జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ తో ప్రధానమంత్రి సమావేశం కావడంతో ఈ పర్యటన ముగుస్తుంది. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యం పాతికేళ్లు పూర్తయిన సందర్భంగా , ఇద్దరు నేతలు వాణిజ్యం, సాంకేతికత హరిత అభివృద్ధి వంటి వివిధ రంగాలలో సహకారాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించనున్నారు.

**NSD**

## PARLIAMENT BUDGET SESSION

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 28 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగుతాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా పోస్ట్ లో ఈ

విషయం తెలియచేస్తూ , బడ్జెట్ సమావేశాల మొదటి దశ ఫిబ్రవరి 13తో ముగుస్తుందని చెప్పారు. పార్లమెంట్ రెండో విడత సమావేశాల కోసం మార్చి 9న మళ్లీ సమావేశమవుతుందని ఆయన తెలిపారు.

**NSD**

**AMITH SHAH**

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సామూహిక ప్రచారాన్ని ఈ ఏడాది మార్చి 31 నుంచి ప్రారంభించనున్నట్లు హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. మూడు ఏళ్ల పాటు సాగే ఈ ప్రచారం దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ ( NCORD) 9వ అపెక్స్-లెవల్ సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా షా ఈ ప్రకటన చేశారు. డ్రగ్స్‌పై పోరాటంలో కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలు 2029 వరకు రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.

**NSD**

**HC BUS ACCIDENT:**

హిమాచల్ ప్రదేశ్‌లోని సిర్మౌర్ జిల్లా హరిపూర్‌ధర్ సమీపంలో నిన్న ఒక ప్రైవేట్ బస్సు లోతైన లోయలో పడిపోవడంతో 14 మంది మరణించగా , పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సోలన్ నుండి హరిపూర్‌ధర్ వెళ్తున్న 66 మంది ప్రయాణికులతో కూడిన బస్సు ప్రమాదానికి గురైంది. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. గాయపడిన వారికి 50 వేల రూపాయలు అందజేస్తారు.

**NSD**

**BOOK FAIR 2026**

'న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫేర్ 2026' 53వ సంచిక దేశ రాజధానిలోని భారత్ మండపంలో ఈరోజు ప్రారంభమైంది. ఈ పుస్తక మేళాలో దేశం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రచురణకర్తలు , రచయితలు, పాఠకులు పాల్గొనున్నారు.

**NSD**

**HINDI DAY:**

ఈరోజు ప్రపంచ హిందీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. విదేశాల్లో హిందీ భాషా వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దౌత్యం , విద్య సాంస్కృతిక రంగాలతో సహా అంతర్జాతీయ వేదికలపై హిందీ వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రతి ఏటా ఈ దినోత్సవం నిర్వహిస్తారు.

**NSD**

**MALAYSIA OPEN SUPER**

బ్యాడ్మింటన్‌లో, మలేషియా ఓపెన్ సూపర్ 1000లో భారత ప్రస్థానం ఈరోజు ముగిసింది. కౌలాలంపూర్‌లో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో పివి సింధు చైనాకు చెందిన వాంగ్ జి యీ చేతిలో 16-21, 15-21 తేడాతో ఓడిపోయి టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు.

**NSD**

**WPL:**

క్రికెట్‌లో, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఈరోజు నవీ ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో యూపీ వారియర్స్ , గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానుంది. నిన్న నవీ ముంబైలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మూడు వికెట్ల తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ నవీ ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వడోదరలోని బిసిఎ స్టేడియం ఈ రెండు వేదికలలో జరుగుతోంది. నవీ

ముంబై లో మ్యాచ్ ల    తర్వాత, టోర్నమెంట్ వడోదరకు మారుతుంది , అక్కడ ప్లేఆఫ్‌స్‌తో సహా మిగిలిన 11 మ్యాచ్‌లు జరుగుతాయి.

**NSD**

Prime Minister Narendra Modi will be on a three-day visit to Gujarat beginning today. During his visit, the Prime Minister will attend several events including the Somnath Swabhiman Parv. Mr Modi will also take part in major development programmes and diplomatic engagements across Rajkot, Ahmedabad and Gandhinagar. The four-day Somnath Swabhiman Parv, celebrating the enduring spirit of the Somnath Temple, began on Thursday at the coastal town of Veraval in Gir Somnath district. More from our correspondent:-

**[V/C-APARNA KHUNT - 37 SECS]**

***The four-day 'Somnath Swabhiman Parv' being held at Prabhas Patan is a tribute to India's enduring spirit that refused to break even after the invasion of 1026 to the Somnath temple. On the economic front, the Prime Minister will inaugurate the second Vibrant Gujarat Regional Conference in Rajkot. This conference, dedicated to the Western Gujarat region, will focus on key sectors like Ceramics, Engineering, and Green Energy. The visit will conclude with a high-level diplomatic engagement as the Prime Minister will meet German Chancellor Friedrich Merz in Gandhinagar. Marking twenty-five years of the India-Germany Strategic Partnership, both the leaders will focus on intensifying cooperation in various sectors such as trade, technology, and green development among others. Aparna Khunt, Akashvani News, Ahmedabad.***

**<><><>**

**BS** **DP-I** **10.01.2026**

## MANDAVIYA- YOUNG LEADERS DIALOGUE

Youth Affairs and Sports Minister Mansukh Mandaviya today said that the pivotal role of country's youth is essential in shaping the nation's future. Addressing the inaugural ceremony of Viksit Bharat Young Leaders' Dialogue 2026 in New Delhi today, Mr Mandaviya said, the dialogue encourages young leaders to contribute solutions in areas such as technology, entrepreneurship, governance, sustainability, and social development.

The Minister said, dialogue is a process to identify talent and creativity of youth for building a Viksit Bharat by 2047. The Minister emphasised that country's demographic dividend is its greatest strength,

and empowering youth with bold ideas and innovation will be the driving force behind the country's transformation into a developed nation. Highlighting the importance of the young leaders' dialogue, Mr Mandaviya said that the platform reflects the government's commitment to actively engage young minds in nation-building.

**(Byte - Mansukh Mandaviya**

The three-day event, which commenced yesterday, will conclude on the 12th of this month.

**<><>SHIVANG/1121 HRS**

**<><><>**

The Budget Session of Parliament will commence from 28th of this month and will continue till 2nd of April. In a social media post, Parliamentary Affairs Minister Kiren Rijiju said, the first phase of the Budget Session will conclude on 13th February. He said, the Parliament will reassemble for the second phase on 9th of March. Mr Rijiju said that it is a vital step towards meaningful debate and people-centric governance.

**<><><>**

Prime Minister Narendra Modi has highlighted the vital role of the country's youth in building a strong and prosperous nation. In a social media post, Mr Modi expressed his eagerness to engage with young counterparts from across the country during the Viksit Bharat Young Leaders' Dialogue and said he looks forward to meeting the participants at the programme scheduled to be held on Monday.

**<><><>**

Home Minister Amit Shah has announced that a collective nationwide campaign against drugs will be launched from 31st March this year. The campaign, which will run for three years, aims to make the country drug-free. Mr Shah made the announcement while chairing the 9th Apex-Level Meeting of the Narco-Coordination Centre (NCORD) in New Delhi yesterday. He said, in the fight against drugs, all departments of the Central Government should prepare a roadmap up to 2029.

**<><><>**

In Himachal Pradesh, 14 people were killed and several others seriously injured after a private bus plunged into a deep gorge near Haripurdhar in Sirmaur district yesterday. The bus, carrying 66 passengers, was travelling from Solan to Haripurdhar when the accident occurred.

President Droupadi Murmu, Vice-President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief at the loss of lives in the bus mishap in Himachal Pradesh. Prime Minister Modi has announced an ex-gratia of two lakh rupees to the next of kin of each deceased from the Prime Minister's National Relief Fund. The injured will be given 50 thousand rupees.

**<><><>**

The 53rd edition of the New Delhi World Book Fair 2026 begins today at Bharat Mandapam in National Capital. The fair brings together publishers, authors, readers, and cultural voices from India and across the world.

**<><><>**

World Hindi Day is being observed today. The day is commemorated every year with the objective to promote use of Hindi language abroad. It aims to encourage the use of Hindi on international platforms, including diplomacy, education and cultural exchange.

**<><><>**

In Badminton, India's campaign at the Malaysia Open Super 1000 ended today. Two-time Olympic medallist PV Sindhu bowed out of the tournament after losing the semi-final match against China’s Wang Zhi Yi, 16-21, 15-21 in Kuala Lumpur.